**సి.పి.బ్రౌన్ అకాడమీ**
**నవ్యవీక్లి ఉగాది కథలపోటీలో**
**విశేష బహుమతి**
**రూ. 2,000 పొందిన కథ**

రమణ హృదయం కల్లోల సముద్రంలా ఉంది.

ఒంటరిగా... అన్యమనస్కంగా... నిశ్చేష్టుడై....

నిశ్శబ్దంగా.... అచేతనంగా... తీక్షణంగా చాలాసేపట్నుండి ఒడ్డున ఇసుకపై కూర్చుని సముద్రంలోకే చూస్తున్నాడు రమణ.

సముద్రం కూడా చాలాకల్లోలంగా ఉంది. గంభీరంగా ఉంది... నిశ్శబ్దంగా కూడా ఉంది.

నిశ్శబ్దం మనిషిని భయపెడ్తుందా... నిశ్శబ్దం మనిషిని ఓదారుస్తుందా... నిశ్శబ్దం మనిషిని కర్తోవ్యోన్ముఖున్ని కూడా చేస్తుందా.

ప్చ్... ఏమో...

కెరటాలు అదేపనిగా... నిర్విరామంగా.. నిరంతరంగా వచ్చీ వచ్చీ తీరానికి తలలను బాదుకుని విరిగి, చిట్లి, ధ్వంసమై.,



పడి... లేచి... మళ్ళీ పడి... వెనక్కితగ్గి... పునరుత్తేజితమై.... మళ్ళీ విజృంభించి...

పడిలేస్తూ... పడ్డ ప్రతివాడూ లేవడం అనివార్యమని నిరంతరం ప్రవచిస్తున్న కడలి తరంగమా నీకు ధన్యవాదాలు....

ఎందుకో చటుక్కున సిద్ధయ్య జ్ఞాపకమొచ్చాడు రమణకు.

సిద్ధయ్య పిల్లనగ్రోవి పాట జ్ఞాపకమొచ్చింది... తమ పాలిటెక్నిక్ కాలేజీ కాంపౌండ్ గోడనానుకుని... రోడ్డువార... చిన్న తాడిపత్రి గుడిసె.. అందులో ఒక గుడ్డిదీపం... ఒంటరి సిద్ధయ్య.... వెంట ఒక కోతి...

కోతిని ఆడించి డబ్బులడుక్కోవడం సిద్ధయ్య వృత్తికాదు. కాని అతని వెంట ఎప్పుడూ ఉంటుందది. ఒకసారి తన మోటార్ సైకిల్నాపి సిద్ధయ్యనడిగాడు తను... 'ఈ కోతెందుకు వెంట ఎప్పుడూ' అని.

'ఇదా... ఇది నా నేస్తం సార్.. నమ్మిన దోస్త్... ఇప్పుడా, గత పదేండ్ల నుంచి నాతోనే ఉంటాం దిది... అబ్బో ఇది నా ప్రాణం' అన్నాడు కోతి తలపై చేతితో నిమురుతూ.

ఆ క్షణం కోతిముఖంలో విరజిమ్ముతున్నట్టు తనకు కనబడ్డ ఆనందం... దాని తన్మయత్వం... పారవశ్యం... కోటి ప్రశ్నలను సంధించింది.

మనిషి... కోతి... స్నేహం.... అనుబంధం... విడదీయలేని ఆత్మీయత... ఏమిటిది?

'అదే ఎందుకు దీనిమీద నీకింత ప్రేమ'.

'అన్నింటికీ కారణాలుంటయా సార్. మనం గాలినెందుకు ప్రేమిస్తం... పూలనెందుకు ప్రేమిస్తం... మనుషులను మాత్రం ఎందుకు ప్రేమిస్తం... అంతెందుకు సార్... ప్రాణం లేని ఈ మట్టిని, చెట్టును, గా రాయిని, రప్పను, కొండను ప్రేమిస్తం లేదా... సార్... గదంతే'.

ఆ మాటలంటున్నప్పుడు... కోతి ప్రక్కకు జరగ్గానే... ప్రక్కనే నిప్పుల కుంపట్లో ఎర్రగా కాల్తున్న ఇనుప చువ్వను తీసుకుని కర్రగొట్టాలను ఒక పద్ధతి ప్రకారం కాలుస్తూ రంధ్రాలను చేస్తున్నాడు సిద్ధయ్య. ఒక గొట్టానికి ఏడురంధ్రాలు... పైన ఒకటి... అప్పుడది పిల్లనగ్రోవి... తర్వాత వాటి కొసలకు అందమైన పట్టు దారాలు కట్టి, పాలిష్ చేసి... అమ్మడం... ప్రక్కన ఓ ప్లాస్టిక్ సంచీనిండా రంధ్రాలు చేయని కర్రగొట్టాలు. ఇటుప్రక్క సంచిలో అమ్మకానికి సిద్ధమైన పిల్లనగ్రోవి గొట్టాలు వందల సంఖ్యలో.

ఆరోజు... ఆ మసకచీకటి, కిరోసిన్ దీపపు బుడ్డీ ఎదుట, గుడ్డివెలుతుర్లో...

అప్పుడే తయారించిన ఓ పిల్లనగ్రోవిని పెదవులకానించి సిద్ధయ్య పలికించాడు. హృదయాన్నీ, మనిషినీ కరిగించి, ద్రవింపజేసి ప్రవహింపజేయగల అతి మధురమైన ఏదో ఒక విద్యుత్ ప్రవాహంలా శబ్దధార... అలల అలలుగా, పొరలు పొరలుగా, తెరలు తెరలుగా... పొగమంచు వలె, గాలి కెరటం వలె... ఏదో రసస్పర్శ.

ఇంత రసోద్వేగంతో ఎలా పిల్లనగ్రోవిని పలికించగలడీ నిరక్షరాస్యుడు. అడిగితే... 'ఇవన్నీ దేవుని వరాల్సార్... నేర్చుకుంటే వచ్చేవికావు..' అంటాడు విచ్చుకున్న కలువపువ్వులా తెల్లగా నవ్వుతూ...

అవన్నీ కలగలసిన ఓ పూర్తి 'మనిషి' అనిపిస్తుంది రమణకు.

అతని ముఖంలో ఏదో దివ్యకాంతి ఉంది... తనలో... ఇతరుల్లో... ఇంకా ఇంకా ఎందరిలోనో లేని ఏదో వింతజీవం అతని కళ్లలో ఉంది.

ఒకసారదే అడిగితే... సిద్ధయ్యన్నాడు.... 'మనిషి దిల్ ఎంత సాఫ్‌గుంటె ముఖం అంత తేజ్‌గుంటద్సార్. గీ బాంసురీ ఇట్ల రాగాలు పల్కాలంటే ఒళ్ళంత గాయాల్‌కావాలెగదా సార్. లేకుంటెట్లయితది..'


ఆక్షణం... ఏదో అర్థమైంది తనకు... కాని ఆ 'ఏదో' ఏమిటో స్పష్టంగా తెలియలేదు.

ఆ క్షణం సిద్ధయ్య అర్థం కాని సముద్రంలా అనిపించాడు రమణకు.

కళ్ళు మూసుకున్నాడు రమణ.

సిద్ధయ్య జ్ఞాపకం, కోతి జ్ఞాపకం, పిల్లనగ్రోవి పాట జ్ఞాపకం... తేలిపోయి

మళ్ళీ ఎదుట... సముద్రం... నిశ్శబ్ద గంభీర రొద.



# పిల్లనగ్రోవికి నిలువెల్లా గాయాలు

**రామా చంద్రమౌళి**

తెలుపు నలుపుగడ్డం... మాసిపోయిన జుట్టు... అలా ఉన్నాయంటే ఉన్నాయనిపించే బట్టలు... చేతుల్లో ఓ కర్ర....,

ఇతను ఋషా.... సాధువా... మహర్షా... అవధూతా.... సన్యాసా... ముముక్షువా...

వీటిలో ఏ ఒక్కటీకాదు... సిద్ధయ్యంటే ఒక లయ.... ఒక అవృతం... ఒక తరంగం... ఒక...

రమణకు చాలా అసహనంగా... చికాగ్గా... బాధగా, ఎవరో గుండెను నలిపేస్తున్నట్టు అసౌకర్యంగా ఉంది. దుఃఖంగా కూడా ఉంది.

గత ఇరవై ఎనిమిది సంవత్సరాలుగా తను పాలిటెక్నిక్ కాలేజీలో డిమాన్‌స్ట్రేటర్‌గా చేరి, అసిస్టెంట్ లెక్చరర్, లెక్చరర్, సీనియర్ లెక్చరర్...

మెట్లు... మెట్లు...

ఒట్టి డిప్లొమా క్వాలిఫికేషన్‌తో ఉద్యోగంలో చేరి... సర్వీస్‌లోనే ఉంటూ బిటెక్... స్పాన్సర్‌షిప్‌తోనే ఎమ్‌టెక్... కష్టపడ్తూ, క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం కింద ప్రభుత్వ ఖర్చుతో, అదనపు స్టైఫండ్‌తో పి.హెచ్.డి–

ఇప్పుడు తను డాక్టర్ రమణ..

సర్వీసులో చేరినపుపడు... మొట్టమొదటి తన జీతం రెండు వందల నలభై ఆర్రూపాయలు.

ఇప్పుడు...

సాయంత్రం తన కొలీగ్ ప్రభాకర్ ఈనెలలోనే తమకు ప్రభుత్వం చెల్లించ డానికి అంగీకరించిన ఏఐసిటిఇ స్కేల్స్‌లో ఉజ్జాయింపుగా తనకు



''సార్ పిల్లలకు పాఠం చెప్పకున్నా ఫర్వా లేద్సార్. కాని తప్పుచెప్తే ఎట్లా''
''ఎట్లా ఏంది... అట్లే చెప్తా... ఏం జేస్తర్''.
అతను స్టాఫ్ యూనియన్ లోకల్ సెక్రటరీ... జీతం డెబ్బయిరెండు వేలు.
ఎవని జీతమ్మైనా... కనీసం ఇప్పుడు ముప్పయి ఏడు వేలు...

రాబోయే జీతాన్ని లెక్కగట్టి ఇచ్చిన వివరాలు మనసులో కదిలాయి.

ఎనభై నాల్గువేల ఆరువందల డెబ్బయి రూపాయలు.

అప్పుడది వినగానే ఒక్కసారిగా ఒళ్ళు జల్లుమంది రమణకు.

''మరి ప్రిన్సిపాల్‌కు?'' అనడిగాడు.

''ఆయనకింకా ఎక్కువ... రెండు షిఫ్ట్‌ల్లో నడిచే కాలేజీ కాబట్టి ఆ ఎక్స్‌ట్రా అలవెన్స్ ఆన్ లైన్ కౌన్సిలింగ్ రెమ్యునరేషన్, సిసిసి కోర్సుల హానరోరియం, హాస్టల్ వార్డెన్, కమ్యూనిటీ పాలిటెక్నిక్ ఇన్‌చార్జీ అలవెన్స్... అవన్నీ కలిసి మొత్తం లక్షకు పైననే...'' అన్నాడతను.

ఆరోజు సాయంత్రం... ప్రిన్సిపాల్ నాలుగ్గంటలకు బయట నిలబడి అటుగా వెళ్తున్న విద్యార్థులతో తన సమక్షంలోనే మాట్లాడిన దృశ్యం జ్ఞాపకమొచ్చింది రమణకు.

ప్రిన్సిపాల్ ఒక విద్యార్థితో అంటున్నాడు ''వేర్ గోయింగ్'' అని.

''స్టేషన్ గోయింగ్'' అని విద్యార్థి జవాబు.

''వై యు లెఫ్టింగ్ బిఫోర్ కాలేజ్''.

''ట్రెయిన్ కం నౌ సర్''.

''వాట్ యువర్ నేమ్'' అని ప్రిన్సిపాల్.

ఇదీ వరుస.. అదీ ఇంగ్లీషు.

ప్రిన్సిపాల్‌కు తప్పులేకుండా వరుసుగా రెండు ఇంగ్లీష్ వాక్యాలు మాట్లాడ్డం రాదు. చాలామంది లెక్చరర్లకూ అంతే... ఎవడూ సక్రమంగా క్లాసులు తీసుకోరు. క్లాస్ తీసుకుంటున్నప్పుడు మొన్న తను గమనిస్తే రంగారెడ్డి అనే లెక్చరర్ మషీన్ డిజైన్ సబ్జెక్ట్‌లో షాఫ్ట్ డయామీటర్‌ను లెక్కించే ఫార్ములాను బోర్డుపై పూర్తిగా తప్పురాసి చెబుతున్నాడు. అతను క్లాస్ నుండి వచ్చిన తర్వాత స్టాఫ్‌రూంలో ఎవరికీ తెలియకుండా ఆ తప్పును అతని దృష్టికి తీసుకొస్తే... ''పోనీండి సార్ ఏదో ఒకటి... అయింత చెప్తాం వెధవలకు... సంతోష పడండి'' అన్నాడు.

''సార్ పిల్లలకు పాఠం చెప్పకున్నా ఫర్వాలేద్సార్. కాని తప్పుచెప్తే ఎట్లా''

''ఎట్లా ఏంది... అట్లే చెప్తా... ఏం జేస్తర్''.

అతను స్టాఫ్ యూనియన్ లోకల్ సెక్రటరీ... జీతం డెబ్బయిరెండు వేలు.

ఎవని జీతమ్మైనా... కనీసం ఇప్పుడు ముప్పయి ఏడు వేలు...

ఏం జరుగుతోందిక్కడ... ఏమిటీ జీతాలు...

కేంద్ర ప్రభుత్వం సాంకేతిక, ఉన్నతవిద్యలో అంతర్జాతీయ ప్రమాణాలను సాధించే లక్ష్యంతో నాణ్యతగల విద్యను విద్యార్థులకందించేందుకు ఎఐసిటిఇ లేక యుజిసి స్కేళ్ళను అందించి ఉత్తమోత్తమ ఫలితాలను రాబట్టాలని ప్రజాధనాన్ని జీతాలుగా వేలకు వేలు కుప్పలు కుప్పలుగా అందిస్తుంటే.

అసలు నిజానికి జరుగుతున్నదేమిటి... శూన్యం.

లాబొరేటరీలను ఎవడూ ప్రతిరోజూ తెరవడు. ప్రపంచ బ్యాంక్ నుండి కోట్లకు కోట్ల రూపాయలను అప్పుతీసుకుని విద్యాభివృద్ధి... తద్వారా ఈ తరం ప్రమాణాలు పెంచాలనే కాగితాలపై మాత్రమే నిర్దేశించిన లక్ష్యాలను చేరడానికి 'యంత్రాల ఆధునీకరణ' పేరుతో పైన కమీషనర్ నుండి క్రింద లాబ్స్ ఇన్‌చార్జ్‌ల దాకా కమీషన్లు తినీ తినీ... అన్నీ నాసిరకం యంత్రాలు, ఉపకరణాలు, పనిముట్లు... వాటిని ఎరెక్ట్‌చేసిన తర్వాత.

యంత్రాలు సరిగా పనిచేయవు. స్టాఫ్‌కు సరిగా పనిచేయించడం తెలియదు. వాటి నిర్వహణ సరిగ్గా ఉండదు. అసలు లాబ్ తెరవరు... అంతా మొక్కుబడి నిర్వహణ.

కోట్లకు కోట్ల రూపాయల వృధా...

ఆ కొత్త.. ఉపయోగపడని... పనికిరాని.. నాసిరకం మెషిన్లను, ఎక్విప్‌మెంట్‌ను... ఏవేవో దిక్కుమాలిన ఎస్సెస్సెస్ పథకాల వంటి వాటి ద్వారా ఉన్నతమైన ఒట్టి కాగితపు డిగ్రీలను పొంది... అసలు బోధనా పటిమలేని నకిలీ లేదా కల్తీ అధ్యాపకులు కుప్పలుతెప్పలుగా తయారై.

అన్నీ... అంతా కాగితాల మీద ఓ.కే.. కాని వాస్తవంగా అంతా డొల్ల. పైనుండి కిందివరకు ఒక నిర్వీర్యమైన, నిస్తేజమైన, ఎవరికీ ఎవరిపైన అదుపులేని, భయం భక్తీలేని, పాలనా పరమైన నియంత్రణ లేని ఓ పేడి తరం తయారై.

లక్షలకు లక్షల జీతాలు..

తప్పుల్లేకుండా కనీసం సెలవు పత్రం రాయరాని అధ్యాపకులు... వీళ్ళ దుర్మార్గపు తప్పులతో యుక్తంగా నిండిన భ్రష్టుపట్టిన బోధన... కాలేజికి రాకుండానే అటెండెన్స్ పొందుతూ, అదే చాలనుకుని ప్రభుత్వం యిస్తున్న ఉచితస్కాలర్‌షిప్‌లు, ఫీజులు... పాకెట్‌మనీలు, హాస్టల్ వసతులు పొందుతూ విద్యార్థులు...

అసలు ఈ కాలేజీల్లోనుండి బయటికొస్తున్న వేలమంది క్వాలిఫైడ్ విద్యార్థుల్లో ఉద్యోగార్హతలు, నైపుణ్యత, జ్ఞానం ఉన్నవాళ్ళెంత.

'వెన్ యు కం కాలేజ్...?' లాంటి ప్రిన్స్‌పాల్ తయారుచేసే విద్యార్థుల నాణ్యత ఎలా ఉంటుంది?

సిగ్గు... సిగ్గు... సిగ్గనిపిస్తోంది... ఈ నలభై... ఏభై.... డెబ్బయి వేల జీతాలను తీసుకుంటూంటే... ఇదంతా ప్రజాధనం కదా..?

ఒకర్నొకడు 'ఊఁ.... మనకెందుకులే..' అనే ఉదాసీనత... 'పోనీలే' అని విస్మరణ... 'ఈ జనరేషనింతే' అని చూచీ చూడనితనం... ఎవన్ని చూచినా 'అప్ అండ్ డౌన్లు' డ్యూటీకి గంట ఆలస్యంగారా... మళ్ళీ ట్రెయిన్ పోతుందని రెండు గంటలు ముందుపో... ఉన్న నాల్గయిదు గంటలు... ఎరియర్స్, ప్రమోషన్స్, సీనియారిటీ

కొట్లాటలు, కోర్టు కేసుల చర్చలు... పరీక్ష పేపర్ల వాల్యువేషన్, ట్రెయినింగ్ ప్రోగ్రాంల అన్వేష ణలు, డిప్యుటేషన్‌ల పైరవీలు... అడిషనల్ ఇన్‌కం కోసం తహ తహలు..

ఏమిటి... ఏమిటిది?

తను ఎన్నోసార్లడిగాడు తన సహ అధ్యాపకు లను అంతరంగికంగా... ''సర్... మనం రోజుకు రెండు లేక మూడు పీరియడ్లు క్లాసులు తీసుకుం టున్నందుకు... యిన్ని వేల జీతాలను తీసుకో వడం కరెక్టేనా సర్'' అని.

''అన్యాయం భై... నా సాలరీ అరవై ఏడు వేలు.. అంటే.. రోజుకు రెండు వేల మూడు వందలు.. చాలా అన్యాయం భై... బయట ప్రైవేట్ గుమస్తాలకెవడిస్తడుభై.... ప్రభుత్వం కాబట్టి ఇస్తాంది. పోరాటాల పేర మన గోల, పైరవీలను భరించలేక''

''ఆత్మక్షోభ పడ్తోంది ఇంత డబ్బు తీసుకుం టూంటే'' అన్నాడు తను

''ఔను భై.... కాని ఏంజేద్దాం... ప్రభుత్వం ఇస్తాంది, మనం తీస్కుంటానం''

ఇంకొకరినడిగాడు తను ఇదే ప్రశ్న.

అతని జవాబూ దాదాపు అదే.

'సరియైన పనికి సరియైన జీతం' పద్ధతి లేదా.

జీతాలు పెంచడం కంటే ధరలు తగ్గించే దిశలో ఈ ప్రభుత్వాల దృష్టి ఏది?

చాలామందికి ఆత్మలో తాము చేస్తున్న పనికి న్యాయంగా చెందవలసిన దానికంటే ఎంతో ఎక్కువ జీతం పొందుతున్నా ఏదో ఒక బయటికి చెప్పుకోలేని అపరాధ భావన వేధిస్తోంది.

మొన్న తను ఒక దారినపోయే పిల్లవాన్ని పిలిచి కావాలనే, చూద్దామని ఒక పది రూపా యల నోటిచ్చాడు. వాడు దాన్ని తీసుకుని ''ఎందుకు'' అన్నాడు.

''ఊర్కే.... తీస్కో'' అని తనంటే,

''నేనడుగలేదు కదా'' అని ప్రశ్నార్థకంగా ముఖం పెట్టి

''ఫర్వాలేదులే ఉంచుకో'' అన్నప్పుడు తన వైపు ఈసడింపుగా, వికారంగా చూచి

''ఏం సార్... నేను బిచ్చగాన్ని కాదు... ఎందుకు నాకు పైసలిస్తర్ మీరు'' అని రోషంగా తన పది రూపాయల నోటును తనవైపు విసిరి... విసవిసా వెళ్ళిపోయి...

కరెక్టే అది... మనిషికి ఆ ఆత్మాభిమానంతో కూడిన కనీస రోషం ఉండాలి.

మరి తమకుందా.?

సమాజంలో... అప్పణంగా కట్టలకట్టలు జీతాలు తీసుకుంటూ చాలామంది ప్రభుత్వోద్యో గులు, అవినీతిలో మునిగి లెక్కకుమిక్కిలి డబ్బును దండుకుంటూ పోలీస్, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్, ఒకటేమిటి... అన్ని ప్రభుత్వ రంగాలలో చాలామంది స్టాఫ్... వ్యవస్థను కొల్లగొడ్తూంటే.

బయటి ప్రైవేట్‌రంగంలోని దుకాణాల్లో గుమస్తాలు, క్లర్కులు, కూలీలు, కార్మికులు, రోడ్లపై వ్యాపారాలు చేసుకునే హాకర్స్, బండ్ల వాళ్లు... కాంట్రాక్ట్ వర్కర్లు లక్షలు లక్షలుగా విస్త రించిన అనార్గనైజ్డ్ జనం... యువత.. వీళ్ళకు జీవనోపాధి ఎలా...

జీవనసూచిని చూసి ప్రభుత్వోద్యోగుల జీతా లను, జీతాల పెరుగుదలను చూసి ధరలను పెంచుతూ పెంచుతూ పోతే... ఈ విష సంకెలకు చెందని లక్షలకు లక్షలమంది ఇతరుల బతుకుల సంగతేమిటి...

ఒక ఉపాధ్యాయుడు, ఒక లెక్చరర్, ఒక ఇతర ఉద్యోగి... తను చేస్తున్న ఒక ఉద్యోగం కాక బయట మళ్ళీ డమ్మీగా అదనపు ఆదాయం కోసం వెంపర్లాట.... ఒకడు చిట్టీలు నడుపు తాడు. ఒకడు రియల్టర్ బేరాలు చేస్తాడు. ఒకడు బినామీ ఎల్లైసీలు చేస్తాడు, షేర్ల లావాదేవీలు చేస్తాడు. అసలు ఈ వెంపర్లాటేమిటి.

మనుషులకు ఈ విపరీత సంపాదనపై వ్యామోహమేమిటి.

డబ్బు వెంట మనిషి... మనిషి వెంట డబ్బు... ఏమిటీ పరుగు.

ఎవరైనా... ఈ డబ్బు లెక్కల పిచ్చిలో కూరు కుపోతున్న మనుషులను కొద్దిసేపైనా ఆపి ''స్టాప్ స్టాప్... నీ పరుగావు... ఏం కావాలి... ఎంత డబ్బు కావాలి... ఎంత డబ్బు సంపాదిస్తే నీకిక చాలనిపిస్తుంది... ఎంత డబ్బిస్తే నీకు నువ్వు ఈ సమాజ దోపిడీని ఆపుతావు. ఇలా అవినీతితో ఇతర్ల డబ్బును దోచుకోవడం తప్పు గదా...'' అని కొద్దిగానైనా నైతికతను బోధిస్తే ఎంత బాగుండు.

అసలీ తరానికి నైతిక విలువలను, నీతి నియ మాలను, ధర్మాధర్మాలను, న్యాయాన్యాయా లను బోధించే ఒక వ్యవస్థ ఉందా...

లంచం తీసుకోవడం తప్పు... లంచం ఇవ్వడం అంతకన్నా తప్పు అని చెప్పే నాథుడున్నాడా..

పదేళ్ళ పిల్లవాని చుట్టూ... వాడి తండ్రి అవినీ తిపరుడు.. వాని తల్లి లంచగొండి, వాడు చదువు కునే బడి అవినీతిమయం, వాడిపంతుళ్ళు అక్ర మార్కులు, చుట్టూ మీడియా, సినిమాలు, ఇంట ర్నెట్‌లు.. అన్నీ అన్నీ దోపిడీలు, సెక్స్, నేరాలు.... అకృత్యాలు.. అతిక్రమణలు..

'ఎలాగైతేనేం... సుఖపడు... ఆనందంగా బతుకు.. అనుభవించు.. ఎవడెక్కడ పోతేనేం'.

ఇదే తత్వం... ఇదే ఆలోచన. పరుగు పరుగు ఎలా..?

ఇప్పుడెలా.. ఏంచేయాలి తను... ఒక విద్యుక్త ధర్మమెరిగిన నిజమైన పౌరుడిగా తనిప్పుడేం చేయాలి...?

రమణ మనస్సు మండుతున్న అగ్నిగుం



పదేళ్ళ పిల్లవాని చుట్టూ... వాడి తండ్రి అవినీతిపరుడు.. వాని తల్లి లంచగొండి, వాడు చదువుకునే బడి అవినీతిమయం, వాడిపంతుళ్ళు అక్రమార్కులు, చుట్టూ మీడియా, సినిమాలు, ఇంటర్నెట్‌లు.. అన్నీ అన్నీ దోపిడీలు, సెక్స్, నేరాలు.... అకృత్యాలు.. అతిక్రమణలు.. 'ఎలాగైతేనేం... సుఖపడు... ఆనందంగా బతుకు.. అనుభవించు.. ఎవడెక్కడ పోతేనేం'.



## మనసున్న మనిషి ఆత్మ సంస్పందన

పనికి వేతనం... ఎంతపనికి ఎంత వేతనం... ఎంత ప్రామాణికమైన, నాణ్యమైన పనికి ఎంతజీతం... అన్నది ప్రశ్న. నియమిత పనిగంటలు గలిగి సంఘటితంగా పోరాడే ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల పని పరిస్థితులు, జీతభత్యాల స్థాయి, సౌకర్యాలు ఇతర అసంఘటిత, ప్రైవేట్ రంగాల్లోని చిరుఉద్యోగుల జీవితాల్లో లేవు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెరిగితే ధరలు, ధరలు పెరిగితే జీతాలూ, ఇలా పరస్పరాధారిత క్రియలుగా ఇవికొనసాగుతూనే ఉన్నాయి. కాని ఒక బట్టల దుకాణంలోని గుమస్తా, ఒక పళ్ళబండి కార్మికుడు, ఒక కాంట్రాక్ట్ కూలీ... వీళ్ళు మాత్రం దిక్కుమొక్కులేని అనాథ జనంగా మిగిలి నిశ్శబ్దంగా అల్పాదాయ వర్గాలుగా లోలోపల కుమిలి పోతున్నారు.

ప్రమాణాలు, నాణ్యత, నిబద్ధత... వీటితో ఏ మాత్రం ప్రమేయం లేని ప్రభుత్వ ఉద్యోగాలు... వాళ్ళకు చాలినంతకన్నా ఎక్కువ జీతం.. ఇదో వర్గం.. ఆధిపత్యం కింద నలిగిపోతూ అతి తక్కువ జీతానికి తమను తాము అమ్ముకోవడం.... ఇదొక వర్గం. ఇవి రెండూ ప్రత్యక్ష వివక్షతలతో నిండిన రెండు భిన్న ప్రపంచాలు.

ఈ నేపథ్యంలో ఒక మనసున్న మనిషియొక్క నిజాయితీతో కూడిన ఆత్మ సంస్పందన ఈ కథ. హృదయం ఎప్పుడూ నగ్నంగా ఉంటుంది. పారదర్శకంగా, జ్వలిస్తూ కూడా.

–రామాచంద్రమౌళి
**9390109993**

డంలా ఉంది.

చుట్టూ చూశాడు. చీకట్లో ఎదుట సముద్రం నిశ్శబ్దంగా అరుస్తూనే ఉంది. కనుచూపుమేర ఎవరూ లేరు. ఎప్పుడో అందరూ వెళ్ళిపోయారు.

వెన్నెల్లో... కెరటాలు పడిలేస్తూ... లేచిపడ్తూ... నిరంతర యాతన పడ్తూనే ఉన్నాయి... తనలా.

రమణ లేచి... ఇసుకలోనడుస్తూ – పాదాలు దిగబడ్తుండగా... భారంగా... మెల్లగా...

'ఇప్పుడేం చేయాలి తను?'

'ఏదో ఒకటి చేయాలి'

'అదే.. ఆ ఏదో ఒకటి ఏమిటి?'

'ఏదో ఒకటి... అంతే.. ఏదో ఒకటిమాత్రం తప్పకుండా చేయాలి'.

నడుస్తున్నాడు రమణ... వడివడిగా

బీచ్ రోడ్...

ద్వారకానగర్... జాలరిపేట... లేబర్ లేన్... గాంధీనగర్...

అతని మదిలో మళ్ళీ ఎందుకో సిద్ధయ్య కదిలాడు.

కర్రగొట్టాలతో పిల్లనగ్రోవి జేయడం... అప్పుడు గాని పాట పలకదు కదా...

మనసులో పాట వినిపిస్తోంది...

సిద్ధయ్య తలను నిమురుతూంటే కళ్ళుమూసుకుని పరవశంతో ప్రశాంతంగా కోతి

ఏమిటీ ప్రశాంతత?

ఒక గాజు గ్లాస్‌పై ఒక కాగితం ముక్క అంటించాడు రమణ. దానిపై 'మనిషి జీవితం' అని రాసి ఉంది. దాంట్లో సగం నీళ్ళున్నాయి.

మరో గ్లాసులో పంచదార ఉంది. దానిపై 'డబ్బు' అని రాసి ఉంది.

రెంటినీ ప్రక్కప్రక్కనే టేబుల్‌పై ఉంచి

చెంచాతో కొంత పంచదారను గ్లాస్‌లో పోశాడు. కొద్దిసేపట్లో నీళ్ళలో కరిగిపోయింది. తర్వాత మరో చెంచా పంచదార... మళ్ళీ కరిగిపోయింది.

మళ్ళీ ఒక చెంచా... అదీ కరిగింది... తర్వాత ఇంకో చెంచా... ఇక కరగట్లేదు... వేస్తున్న పంచదార ఇక కరక్కుండా అలాగే ఉండిపోతుంది అడుక్కు.

'ఇక ఈ నీరు సంతృప్తమై పోయింది'

డబ్బును పంచదారాలా తనలో కరిగించుకుంటూ... మనిషి ఎప్పుడైనా సంతృప్తమౌతాడా...?

ప్చ్... ఏమో... ఆలోచిస్తున్నాడు రమణ.

అతను కల్లోలంగా ఉన్నాడు.

ఒక తెల్ల కాగితాన్ని తీసుకుని చటుక్కున రాయడం ప్రారంభించాడు.

నాకు.. నేను అధ్యాపకునిగా నిర్వహిస్తున్న విధుల వల్ల న్యాయంగా చెందవలసిన జీతం = రూ. 36000/-

నాకు ప్రభుత్వం చేత అదనంగా చెల్లించబడ్తున్న మొత్తం రూ. 84672 – 36000 = రూ. 48672.

దీంట్లోనుండి ఈ అశాస్త్రీయమైన మొత్తాన్ని, ప్రజాధనమైన ఈ డబ్బును మళ్ళీ సమాజపరం చేసేందుకు గాను ఈ కింది విధంగా ఖర్చు పెట్టుటకై నిర్ణయించుకున్నాను.

| | |
|---|---|
| వివేకానంద బ్లైండ్ స్కూల్‌కు అజ్ఞాత దాతగా ప్రతి నెల | రూ. 10000 |
| గాంధీ మానసిక వికలాంగుల పాఠశాలకు | రూ. 10000 |
| కస్తూర్బా వృద్ధాశ్రమానికి | రూ. 10000 |
| బీద విద్యార్థులకు చదువుకొరకై | రూ.10000 |
| ప్రభుత్వ హాస్పిటల్‌లో ఎవరు దిక్కులేని రోగులకు మందులు | రూ. 8672 |
| మొత్తం | రూ. 48672 |

తానెవరో ఎవరికీ తెలియకుండా గుప్తంగా ప్రతినెలా పై సంస్థలకు తన విరాళంగా పై డబ్బును అందచేసే విధానం గురించి విచారిస్తూ... కాగితాన్ని, పెన్నునూ ప్రక్కన టీపాయ్‌పై పెట్టి ప్రక్కపై ఒరిగాడు రమణ.

ప్రక్కన అతని భార్య లీల నిద్రపోతోంది. నిశ్చింతగా... ప్రశాంతంగా

తను పిల్లనగ్రోవి ఐతే... ఆమె పాట... సహచరి... స్నేహితురాలు... ఆమె ముఖం వెల్గుతున్న బల్బులా కాంతివంతంగా ఉంది.

రమణ మనస్సులో ఆలోచనలు తల్లిపెట్ట రెక్కలకింద రెక్కలు ఇంకా మొలవని కోడి పిల్లల్లా కదుల్తున్నాయి. డ్రాఫ్ట్ తీయడం... లేదా.. నగదు పంపడం... లేదా ఆన్‌లైన్‌లో బదిలీ చేయడం... యం.ఓ. చేయడం... ఆలోచిస్తున్నాడు.

మనసు వెదుకుతోంది.

ఐతే... క్రమంగా హృదయం తేలిక పడ్తున్నట్టుగా తెలుస్తోందతనికి... స్పష్టంగా.

లోపల్నుండి ఏదోభారం తగ్గుతోంది... ఏదో అగ్ని... ఏదో మంట చల్లార్తోంది క్రమంగా.

అన్‌వాంటెడ్‌ను నిర్మూలించడం... కలుపుమొక్కలను పెరికేయడం... అనవసరమైన పెరుగుదల కేన్సర్‌గా పరిణమించకుండా రక్షించుకోవడం... ఇవన్నీ ఎంత అనివార్యమో ఆలోచిస్తూ... ఆలోచిస్తూ...

కళ్ళు మూతలు పడ్తున్నాయి.

ప్రశాంతతో పాటు, లేలేత నిద్ర వెన్నెల్లా అతన్లో విస్తరించడం మొదలైంది.

ఒంటినిండా గాయాలైనా ఒక మధురమైన పాటను, రాగాన్ని సిద్ధయ్య ఎక్కడ్నుంచో లీలగా, స్పష్టాస్పష్టంగా వినిపిస్తున్నట్టు...

రమణ నిద్రలో... స్వప్నంలో తేలిపోతున్నాడు... ప్రశాంతంగా... తృప్తిగా...

అప్పుడతను గాలిలో తేలిపోతున్న కాగితం ముక్క.

❑